క్లుప్తంగా

కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి



రవీందర్‌రెడ్డికి నియామకపత్రం అందజేస్తున్న మాణయ్య తదితరులు

మొయినాబాద్‌రూరల్: రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని పీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మాణయ్య అన్నారు. రవీందర్‌రెడ్డిని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం ఆయనకు నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ రెడ్డి, బాబు, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు

షాద్‌నగర్: సంకష్టర చతుర్థి వేడుకలను సోమవారం పట్టణంలోని గంజ్ ఆవరణలో ఉన్న గణపతి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు బీఆర్ఎస్ యువనేత మురళీకృష్ణ యాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ మహేశ్వరి, నాయకులు మహావీర్, క్యాసెట్ శ్రీను, గోపాల్, శంకర్‌లాల్ లాహోటీ, భరత్, చగన్, శివ తదితరులు పాల్గొన్నారు.

కలిసికట్టుగా గ్రామాభివృద్ధి

మొయినాబాద్ రూరల్: కలిసికట్టుగా పనులు చేసుకుంటే సమస్యలే రావని కాశింబౌలి వాసులు అన్నారు. ఇటీవల ఇళ్ల ముందే మురుగు పరుగు శీర్షికన 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పలువురు నాయకులు, ప్రజలు స్పందించి స్వచ్ఛందంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని నిర్మించుకున్నారు. ఇందుకు ఉపసర్పంచ్ జయరాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దయాకర్‌రెడ్డి, వ్యవసాయ భూముల యజమానులు ఆర్థిక సహకారం అందించారు. ఈ మేరకు పూర్తి చేసిన పనులను సోమవారం నాయకులు, గ్రామస్తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డి.మల్లేశ్, వై.సురేఖ, జి.స్వప్న, జైపాల్‌రెడ్డి, ఎం.అనూష, శ్రీకాంత్, జి.శేఖర్‌రెడ్డి, ఎం.దయాకర్‌రెడ్డి, మాడి ధనపాల్‌రెడ్డి, జంగారెడ్డి, జి.సుధాకర్‌రెడ్డి, బి.భిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

జయశంకర్ విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న రమణారెడ్డి

చేవెళ్ల: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రొఫెసర్ జయశంకర్ ప్రాత కీలకమైనదని ఆయన చరిత్రలో చిరస్మరణీయుడని చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి అన్నారు. మండలకేంద్రంలో సోమవారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహ ఏర్పాటుకు ఎంపీపీ ఎం.విజయలక్ష్మీరమణారెడ్డి రూ.లక్ష విరాళం సంఘం సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయులు లింగచారి, శంబులింగం, ఆనంద్ తదితరులున్నారు.

రోడ్డు విస్తరణ పనులు చేపట్టండి

మాజీ సర్పంచ్ కృష్ణయ్య

నందిగామ: మండల కేంద్రమైన నందిగామ నుంచి నర్సప్పగూడకు వెళ్లే రహదారి ఇరుకుగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణయ్య ఆరోపించారు. అసలే ఇరుకుగా ఉన్న ఈ రోడ్డును ఇటీవల సీసీ రోడ్డుగా వేయడంతో మరింత ఇరుకుగా మారిందని, రోడ్డు 33 ఫీట్లు లేకపోవడంతో పాటు ఉన్న రోడ్డుకు ఇరువైపుల కొంత మేరకు మాత్రమే మట్టిపోశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాహనాలు ఎదురు వచ్చిన సమయంలోవాహనాలు ముందుకు వెళ్లలేక, వెనకకు రాలేక గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రహదారి మీదుగా పరిశ్రమలకు భారీ వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయని వివరించారు. నిబంధనల మేరకు రోడ్డును విస్తరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ ఆస్పత్రి, కళాశాల నిర్మిస్తాం

డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్: కాంగ్రెస్ అధికారంలోకి రాగానే, మండల కేంద్రంలో ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, కాంగ్రెస్, ఎస్ఎస్‌యూఐల ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలను ఆదివారం పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన కడ్తాల్ పట్టణ బంద్ విజయవంతమైంది.

ఇరవై ఏళ్లుగా మారని తీరు

ఇరవై ఏళ్ల క్రితం ప్రభుత్వాస్పత్రిలో నిర్మించిన వైద్య సిబ్బంది క్వార్టర్స్ శిథిలావస్థకు చేరాయి. దీంతో వైద్యులు నగరం నుంచి రాకపోకలు సాగిస్తుండడంతో సమయపాలన కొరవడింది. ఇప్పటికైనా పాలకులు స్పందించి ఒక్క భవనానికైనా మరమ్మతులు చేపట్టి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

- నిరుపయోగంగా వైద్య సిబ్బంది క్వార్టర్స్
- శిథిలావస్థకు చేరిన భవనాలు
- ఐదింటిలో ఒక భవనాన్ని లేబర్ రూంగా వినియోగం
- మరో భవనంలో ఆయుష్ ఆస్పత్రి



మొయినాబాద్ పీహెచ్‌సీ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న సిబ్బంది క్వార్టర్స్

మొయినాబాద్: వైద్య సిబ్బంది రోగులకు 24 గంటలపాటు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వ ప్రాథమిక కేంద్రం ఆవరణలోనే క్వార్టర్స్ నిర్మించారు. ఇవి నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరాయి. ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన ఈ క్వార్టర్స్ నాటి వినియోగించకపోవడంతోపాటుగా నిర్వహణను పట్టించుకోవడం లేదు. దీంతో అవి శిథిలమవుతున్నాయి. ఈ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది అక్కడే ఉండటం ఐదు క్వార్టర్స్ నిర్మించారు.

ఆరేళ్ల క్రితం మరమ్మతులు

ఆరేళ్ల క్రితం అప్పటి కలెక్టర్ వాణీప్రసాద్ సిబ్బంది క్వార్టర్స్‌ను సందర్శించారు. ఒక క్వార్టర్స్ భవనానికి మరమ్మతులు చేసి గర్భిణులు నిరీక్షించేందుకు వినియోగించాలని నిధులు మంజూరు చేశారు. దీంతో ఒక భవనానికి మరమ్మతులు చేసి లేబర్ రూంగా వినియోగంలోకి తీసుకొచ్చారు. మరో భవనంలో మూడేళ్ల క్రితం వరకు ఆయుర్వేద ఆస్పత్రి కొనసాగింది. పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఆయుర్వేద ఆసుపత్రిని కూడా అందులో నుంచి తీసివేశారు.

భవనం కూల్చి 'భగీరథ' ట్యాంకులు

మొయినాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం పీహెచ్‌సీ ఆవరణలో ఉన్న ఒక సిబ్బంది క్వార్టర్స్‌ను కూలివేసి రెండు వాటర్ ట్యాంక్‌ల నిర్మాణం చేపట్టారు. శిథిలావస్థకు చేరిన క్వాటర్ ముందు భాగంలో గ్రామ పంచాయతీ వన నర్సరీ ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతున్నారు. ఇక మిగిలిన రెండు క్వార్టర్స్ భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. ఆ రెండు భవనాలకైనా మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకుస్తే వైద్య సిబ్బంది ఉండేందుకు ఉపయోగపడతాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఉండేందుకు క్వార్టర్స్ లేవనే నెపంతో వైద్య సిబ్బంది నగరం నుంచి రాకపోకలు సాగిస్తూ సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినప్పుడు వస్తున్నారని ఆరోపిస్తున్నారు.

మహనీయుల మార్గం ఆదర్శం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీపీ తదితరులు

చేవెళ్ల: మహనీయులు చూపిన మార్గం అందరికీ ఆదర్శమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని దామరగిద్దలో సోమవారం సర్పంచ్ ఎం.వెంకటేశంగుప్తా ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం, ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగల సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో మహనీయులు విగ్రహాలు ఏర్పాటు చేసుకోవటం శుభ పరిణామమన్నారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడువాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, మాజీ సర్పంచ్ మధుసుధన్‌గుప్తా, నాయకులు రమణారెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, ప్రభాకర్, గ్రామస్తులు, ముదిరాజ్‌సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ చేయూత



యూనియన్ బ్యాంక్ సహకారంతో నిర్మించిన టాయిలెట్స్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ లలిత

షాద్‌నగర్: మండల పరిధిలోని మొగిలిగిద్ద గ్రామంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలకు యూనియన్ బ్యాంక్ చేయూతనందించింది. సేవా కార్యక్రమాల్లో భాగంగా రూ.2లక్షల వ్యయంతో పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లను సర్పంచ్ సిరిగిద్ద లలిత సోమవారం ప్రారంభించారు. పాఠశాలకు శానిటరీ డిస్పెన్సరీని బ్యాంక్ వారు అందించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు మనిమేకల, శ్రీధర్‌బాబు, రఘునందన్, ఎంపీటీసీ జయలక్ష్మి, శ్రీశైలం, రాధాకృష్ణ, ఉప సర్పంచ్ లావణ్య, మహేశ్, శ్రీనివాస్, పాఠశాల హెచ్‌యం అరుణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత అందరి బాధ్యత



షాబాద్: బోడంపహాడ్‌లో పిచ్చి మొక్కలు తొలగిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ తదితరులు



మొయినాబాద్‌రూరల్: కేతిరెడ్డిపల్లిలో సర్పంచ్ శోభారెడ్డి

షాబాద్: ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో సేవా కార్యక్రమాల కోసం యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సరళ రాంచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని బోడంపహాడ్ గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పిచ్చి మొక్కలు తొలగించారు. ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి, ఇనాయత్, గ్రామస్తులు తదితరులున్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

మొయినాబాద్‌రూరల్: పరిసరాలు పరిశుభ్రత ఎంతో అవసరమని కేతిరెడ్డిపల్లి సర్పంచ్ శోభావెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆమె గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని ఆమె గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తారాబాయ్, గ్రామస్తులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆరు పథకాలతో అభివృద్ధి గ్యారంటీ

పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్



కొందుర్గు: మహిళలకు ఫిల్టర్ నీటిని అందిస్తున్న శంకర్

షాద్‌నగర్‌రూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు పథకాలతో అభివృద్ధి ఖాయమని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ హామీలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ప్రజలు బీఆర్ఎస్‌కు రెండు సార్లు అవకాశం ఇచ్చినా చేసిందేమీ లేదన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కార్యక్రమంలో చెన్నయ్య, బాబర్‌ఖాన్, అందె మోహన్, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ నుంచి

పార్టీ పథకాలపై పీసీసీ సెక్రటరీ ఎ.ప్రవీణ్ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ నుంచి, పరిగి రోడ్డు, మహబూబ్‌నగర్ రోడ్డు, చౌరస్తా మీదుగా వేంకటేశ్వర స్వామి దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

వాటర్ ఫిల్టర్ ప్రారంభం

కొందుర్గు: మండల పరిధిలోని చెర్కుపల్లి గ్రామంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సోమవారం రూ.2.5లక్షల ఖర్చుతో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా తాను చెర్కుపల్లిని సందర్శించగా అప్పట్లో గ్రామస్తులు తమ గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అపరిశుభ్రంగా వస్తున్నాయని ఫిర్యాదు చేయడంతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేయించానన్నారు. గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, కావలి రాజు, నాయకులు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, శ్రీను, శేఖర్, సీతారాం, రామస్వామి, మల్లేష్, సయ్యద్, రవీందర్, యాదయ్య, నర్సింలు, అమృతయ్య, మధు, రాజు, శేఖర్ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్



గాంధీ విగ్రహం ఎదుట దీక్ష చేస్తున్న జర్నలిస్టులు

షాద్‌నగర్‌రూరల్: ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం పట్టణంలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ఎదుట దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రభుత్వం మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, రైల్వే పాసులు పునరుద్ధరించాలన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్‌క్ట్రాన్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, భాస్కర్, శ్రీశైలం, రాఘవేందర్, శ్రీనివాస్, సోహెల్, రాజశేఖర్, రమేశ్, ఇలియాస్, సమి, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

కేశంపేట: మండల పరిధిలోని సంగెం, అల్వాల గ్రామాల్లో మంగళవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌లు హాజరవుతున్నట్టు బీఆర్ఎస్ మండల అధ్యక్షు డు మురళీధర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు జమాల్‌ఖాన్‌లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం సంగెం గ్రామంలో ప్రసూన్ కన్‌స్ట్రక్షన్ కాంట్రాక్టర్ యెన్నం గోపాల్‌రెడ్డి కమారుడు ప్రసూన్‌రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొంటాడని చెప్పారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నిర్లక్ష్యంతో నిధులు తారుమారు

- శంకర్‌పల్లి మండలం ఫండ్స్ చేవెళ్ల మండలానికి..
- మిర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్

శంకర్‌పల్లి: అధికారుల నిర్లక్ష్యం కారణంగా తమ గ్రామ నిధులు మరో గ్రామానికి వెళ్తున్నాయని మిర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్ ఆరోపించారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మిర్జాగూడ గ్రామ నిధులు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఓటర్ ఐడీలు, ప్రభుత్వం సంక్షేమ పథకాల చెక్కులు చేవెళ్ల మండలం మిర్జాగూడ గ్రామానికి వెళ్తున్నాయని మండిపడ్డారు. మండలాల పేర్లు తెలియదా అంటూ ప్రశ్నించారు. ఇటీవల రూ.3.5లక్షల పనులు చేసి ఎంబీ రికార్డు చేయిస్తే పనులకు సంబంధించిన చెక్కును చేవెళ్ల మండలంలోని మిర్జాగూడ గ్రామానికి ఏ విధంగా పంపుతారని ధ్వజమెత్తారు. అధికారుల పనితీరు మార్చుకోవాలని, తమ గ్రామ చెక్కులు, పట్టాపాస్ పుస్తకాలు తమ గ్రామానికే వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యులు ప్రవీణ్, చిట్టమ్మ, సురేందర్‌రెడ్డి, రాజుగౌడ్, శివ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాత్ముడి ఆశయాలను సాధిద్దాం



షాబాద్: తాళ్లపల్లిలో గాంధీజీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న భీంభరత్, జంగయ్య

మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పట్టణాలు, గ్రామాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. సమ్మె చేస్తున్న ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయన విగ్రహానికి వినతులిచ్చి నిరసన వ్యక్తం చేశారు.

– చేవెళ్ల, షాద్‌నగర్ జోన్ బృందం



చేవెళ్ల: పంచాయతీ కార్యాలయంలో పాలకమండలి సభ్యులు



శంకర్‌పల్లి: నివాళి అర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



షాద్‌నగర్: మహాత్ముడి విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు



మొయినాబాద్‌రూరల్: బాకారం గ్రామంలో..



చేవెళ్ల: సమ్మెలో గాంధీకి నివాళి అర్పిస్తున్న ఆశ వర్కర్లు



చేవెళ్ల: అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెలో..



కేశంపేట: గాంధీ విగ్రహానికి వినతి అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు